తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice

మంగళవారం, ఫిబ్రవరి 25, 2025 సంపుటి-1 సంచిక-75 పేజీలు-10

The Largest Readers Local Digital Daily



# గెలిపిస్తారా.. ఓడిస్తారా..

## బీఆర్ఎస్ మద్దతు ఎవరికో ?

రాష్ట్రంలో జరుగుతున్న పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు రసకందాయంగా మారాయి. నోటిఫికేషన్ వెలువడినప్పటి నుండి అభ్యర్థులు తమ ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. దీంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఎన్నడూలేని విధంగా అసెంబ్లీ ఎన్నికలను తలపించేలా ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతుండడంతో అంతటా చర్చనీయాంశంగా మారింది. ఈసారి ఎన్నికల్లో పార్టీల అభ్యర్థులు ఏకంగా ఓటుకు నోటు వ్యవహారం కొనసాగిస్తున్నారు. ఈ విషయాన్ని సిరి దినపత్రిక పతాక శీర్షికన వరుస కథనాలు ప్రచురించడంతో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఓటర్లు సైతం అమ్ముడుపోవడంతో ముక్కున వేలేసుకుంటున్నారు. ఓవైపు అభ్యర్థులు జోరుగా ప్రచారం సాగిస్తూ ఓట్లను పొందేందుకు నానా ఆగచాట్లు పడుతుంటే మరోవైపు బీఆర్ఎస్ మద్దతు ఓట్లు ఎవరికి పడనున్నాయో అర్థంకాని పరిస్థితి. ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు పోటీలో లేకపోవడంతో పరోక్షంగా బీజేపీ గెలుపుకు సహకరిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో బీఆర్ఎస్ మౌనంగానే ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూనే ఉంది. అయితే బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు ఎవరికి సహకరిస్తారనేది మాత్రం ప్రశ్నార్థకంగా మారింది.

- బీజేపీకి మద్దతునిస్తున్నారని కాంగ్రెస్ విమర్శ
- మౌనంగా ఉన్న బీఆర్ఎస్ నేతలు
- కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల్లో ఆందోళన
- పోటీలో లాగే ఓటింగ్‌కు దూరంగా ఉంటారా
- నేటితో ముగియనున్న ప్రచారం
- జోరుగా మద్యం, నగదు పంపిణీ

(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్)

2లో

## మురికి జలం.. పుణ్య స్నానం



# ఎక్కడిదీ.. గుర్రపుడెక్క

2లో

- ఏడుపాయల్లో రోజురోజుకి పెరిగిపోతున్న కలుపు మొక్కలు
- పెంచుతున్నదెవరు..? • పెరగడానికి కారకులెవరు ?
- భక్తుల మనోభావాలపై దెబ్బ

మంజీరా నది ఏడు పాయలుగా విడిపోయి ప్రవహించే ప్రాంతం...వనదుర్గమ్మ కొలువుదీరిన పుణ్యక్షేత్రం...మాఘమాసంలో లక్షలాది మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించే ప్రదేశమైన ఏడుపాయల ప్రాంతంలో మురికి జలం విలయతాండవం చేస్తోంది...పుణ్య స్నానంతో వచ్చే పుణ్యం కంటే జబ్బుల బాధ తప్పేలా లేదు..ఏడుపాయల్లో గుర్రపు డెక్క రూపంలో భక్తుల పాలిట శాపంగా మారుతుంది..అధికారుల నిర్లక్ష్యమా...పాలకుల అలసత్వమా అర్థంగాని పరిస్థితి..లక్షలాది మంది తరలివచ్చే మహా శివరాత్రి జాతరకు గుర్రపు డెక్క స్వాగతం పలుకుతుంది...

(పాపన్నపేట - సిరిన్యూస్)

### కాశీ వెళ్లొ నలుగురు భక్తుల

# దుర్మరణం

## మృతులంతా సంగారెడ్డి జిల్లావాసులు



3లో

# మరో ఎన్నికలకు మోగిన నగారా



- ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలకు షెడ్యూల్ విడుదల
- మార్చి 3న నోటిఫికేషన్..నామినేషన్ ప్రక్రియ షురూ
- 10 వరకు నామినేషన్ల స్వీకరణ
- 20న పోలింగ్..అదేరోజు కౌంటింగ్
- ముగియనున్నశేరి సుభాష్‌రెడ్డి పదవీకాలం

(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్)

3లో